

విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ -2024 డైరీని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య

విద్యుత్ ఉద్యోగులు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ సిటీ, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ ఉద్యోగులు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, వినియోగదారులకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ- 2024 డైరీని సచివాలయంలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలు నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను ప్రజలకు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సంస్థలు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.అశోక్, ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య, నాయకులు నాసర్ షరీఫ్, పరమేష్, స్వామి, అనిల్, అనురాధ, మురలయ్య, వెంకటేశ్వర్లు కొరడాల, వీరస్వామి, ప్రసాద్, మధు, నాగరాజు పాల్గొన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

డైరీ ఆవిష్కరణ

ఓల్డ్ మలక్‌పేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ 2024 డైరీని మంగళవారం స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎస్ నర్సింహాచారి, ప్రధానకార్యదర్శి ఎస్.రాములు, జి.వెంకట్‌రాములు, శేఖర్, రవీందర్, యాదుల్ల, అంజయ్య పాల్గొన్నారు.

చందన చెరువు వద్ద పచ్చదనం పెంపొందించాలి

● మాజీ మంత్రి సబితారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): జిల్లెలగూడ చందన చెరువు వద్ద పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అధికారులకు సూచించారు. మునిసిపల్ అధికారులు దీనిపై దృష్టి సారించాలని, వివిధ రకాల మొక్కలు తీసుకువచ్చి సందర్శకులకు కనువిందు చేసేలా పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. మంగళవారం ఆమె చెరువును సందర్శించి వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, బతుకమ్మ ఘాట్‌లను పరిశీలించారు. అనంతరం నర్సరీని సందర్శించి చెరువు వద్ద నాటడానికి అవసరమైన మొక్కలను పరిశీలించారు. ఆమె వెంట మేయర్ దుర్గదీప్‌లాల్, డిప్యూటీ మేయర్ విక్రమ్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.

ఐఎస్‌సదన్ చౌరస్తా వరకు ఆటోలను అనుమతించాలి

సైదాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): సంతోష్‌నగర్ ఐఎస్‌సదన్ చౌరస్తా వరకు సెవన్ సీటర్ ఆటోలను అనుమతించాలని కోరుతూ మంగళవారం ఆటోడ్రైవర్లు చంపాపేట ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నుంచి ఐఎస్‌సదన్ చౌరస్తా వరకు నడిపే సెవన్ సీటర్ ఆటోలను చంపాపేట వరకే అనుమతించడం దారుణమని అన్నారు.

తట్టిఅన్నారంలో ఉచిత వైద్య శిబిరం

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ తట్టిఅన్నారం కట్టమైసమ్మ ఆలయ ప్రాంగణంలో పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 350 మందికి ఫౌండేషన్ వైద్యులు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ మల్క కొమురయ్య మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ స్ఫూర్తితో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సీఎస్ఆర్ కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభం

హయత్‌నగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్, సీఎస్ఆర్ కాలనీలో మంగళవారం కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు తలెత్తకుండా పనులు చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు సత్తి పండు, శ్రీనివాస్, లింగయ్య, గోపాల్‌రెడ్డి, రవీందర్, ఎర్ర ప్రేం, జయ తేజ, శ్రీధర్‌గౌడ్, కడారి యాదగిరి యాదవ్, పారంద సాయి పాల్గొన్నారు.

'ఉద్యమ నేత చట్టసభలోకి వస్తుంటే వణికిపోతున్న కేసీఆర్'

ఎల్బీనగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఉద్యమ నేత, ప్రొఫెసర్ కోదండరామ్ చట్టసభలోకి వస్తుంటే బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ వణికిపోతున్నారని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరామ్ చట్టసభలోకి ప్రవేశించకుండా అడ్డుకునేందుకు ముందస్తు ప్రణాళికతోనే ప్రమాణస్వీకారాన్ని వాయిదా వేయించేందుకు కోర్టులో కేసు వేయించారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ నీచరాజకీయాలను నిరసిస్తూ తెలంగాణ జన సమితి, ప్రజాస్వామ్యవాదులు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నామని ఆయన చెప్పారు.

బెదిరించి సెల్‌ఫోన్లు లాక్కెళ్లిన ముగ్గురికి రిమాండ్

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): బెదిరించి సెల్‌ఫోన్లు లాక్కెళ్లిన ముగ్గురు వ్యక్తులను అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కుంట్లూర్‌కు చెందిన శివకుమార్ తన స్నేహితులు సాయి తేజా, సందీప్‌తో కలిసి ఈ నెల 27న కొహెడ గుట్టపైకి వెళ్లాడు. అక్కడ సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసుకుంటుండగా మీర్‌పేట, నందనవనానికి చెందిన బావవత్ కృష్ణకుమార్, సందీప్‌కుమార్, సాయికిరణ్ వారిని బెదిరించారు. వారి వద్ద రెండు సెల్‌ఫోన్లతో పాటు చేతి గడియారాన్ని లాక్కుని పారిపోయారు. శివకుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు మంగళవారం నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

5న మల్లికార్జున స్వామి కల్యాణం

హయత్‌నగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ, మునగనూర్ గ్రామంలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవానికి ఆలయ ధర్మకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న ఆలయంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మాసంలో వచ్చే దశమి రోజున ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 5న కల్యాణం జరపడానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు నక్క బాల్‌రాజ్‌గౌడ్, నక్క శ్రీనివాస్‌గౌడ్, నక్క వీరేశంగౌడ్ తెలిపారు. ఉత్సవాలకు సమీపంలోని తొర్రూర్, పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, బంజారాకాలనీ, ఇంజాపూర్, కొహెడా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున్న భక్తులు హాజరవుతారు.

జాతిపితకు నివాళి



గాంధీకి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సబితారెడ్డి, తదితరులు

సరూర్‌నగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చందనచెరువు కట్టపై గల ఆయన విగ్రహానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మేయర్ దుర్గాదీప్‌లాల్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ : వాసవీకాలనీ ఆధ్యాత్మిక కేంద్రంలో సంక్షేమ సంఘం ప్రతినిధులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, కార్యదర్శి అంజయ్య కోశాధికారి కృష్ణయ్య కృష్ణమూర్తి, చిలుక ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్, సుభాకర్‌రావు, రామ్‌కిషన్, సుబ్బారావు, శ్రీధర్, రామస్వామి, బసవరత్నం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

ఆర్‌కేపురంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిద్దగోని వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్, ముదిరాజ్, మహేందర్‌రెడ్డి, లింగస్వామిగౌడ్, కొండ్ర శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

వనస్థలిపురం : బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ విజయపురి కాలనీ ఫేజ్-1 లోని మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న నివాళులర్పించారు. కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మన్సూరాబాద్ : నాగోల్ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగోల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజులారెడ్డి, మన్సూరాబాద్ అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పుల్లయ్య, కళ్లెం నర్సింహారెడ్డి, భాస్కర్, చెరుకు చిరంజీవి, ముసుకు లోకేష్ పాల్గొన్నారు. టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ గిరిజన వైస్ చైర్మన్ కె.గాంధీనాయక్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చందునాయక్, ప్రకాశ్ రాథోడ్, రాములునాయక్, భద్రునాయక్, శంకర్‌నాయక్, వీరన్ననాయక్ పాల్గొన్నారు.

సైదాబాద్ : సైదాబాద్, రెడ్డి బస్తీలో గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి, భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, నగర మాజీ డిప్యూటీ సుభాష్‌చందర్జీ, మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, నాయకులు నిరంజన్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి పూలమాలు వేసి నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పగిల్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్ ఠాకూర్ పాల్గొన్నారు.

ఓల్డ్‌మలక్‌పేట : మలక్‌పేటలో గాంధీ విగ్రహానికి ఓల్డ్ మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళుర్పించారు. చౌకి రవికుమార్, రాజేందర్‌యాదవ్, నర్సింగ్‌రావు, మహ్మద్‌గౌస్, విజయలక్ష్మి, కృపాకర్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి : సీఐటీయూ



ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య

చంపాపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య కోరారు. చంపాపేట డివిజన్ బైరామల్‌గూడ సాగర్ రింగ్‌రోడ్‌లోని మార్బుల్ హమాలీ కార్మికులతో మంగళవారం ఆయన ప్రచార ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు. మోసపూరిత నినాదాలతో కాలం వెళ్లదీస్తోందన్నారు. మార్బుల్, హమాలీ కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్, రామచంద్ర, యాదగిరి, కృష్ణయ్య, కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

మన్సూరాబాద్ : దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్, ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి కోరారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మె- గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమానికి మద్దతుగా మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటోనగర్ పారిశ్రామిక కేంద్రంలో కార్మికుల సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. రైతాంగ, కార్మిక సమస్యలు పరిష్కరించటంలో మోదీ ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు నందగిరి అంజనేయులు, సయ్యద్, లింగం, చంద్రశేఖర్, లక్ష్మయ్య, నర్సింహ, లింగస్వామి, వీరయ్య పాల్గొన్నారు.

మలక్‌పేటలో రోడ్డు భద్రతా వారోత్సవాలు



వాహనదారుడికి గులాబీ అందజేస్తున్న ఆర్టీఓ అధికారులు

చాదర్‌ఘాట్ జనవరి 30 (ఆంధ్రజ్యోతి): జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆర్టీఓ సుభాష్‌చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మలక్‌పేట రవాణా కార్యాలయ అధికారులు వాహనాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు గులాబీ పూలు అందించారు. బైక్ నడుపుతున్న వారు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపొద్దని కోరారు. కార్యక్రమంలో ఎంవీఐలు రమేష్ బాబు, అరుణ, ఉమ, నరేంద్రపాల్ సింగ్, ఏఎంవీఐలు రజనీ, సైదా, ఏఓలు విజయ్ ప్రవీణ్, మధుకర్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ

సైదాబాద్ : జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు బైక్‌లపై వెళ్లే వారిని ఆపి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ లేకుండా బైక్‌లు నడపబోమని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. జరిమానాలు తప్పించుకోవడానికో, పోలీసుల కోసమో కాదు, మీ కోసం, మీ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ నాయక్ వాహనదారులకు సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు వెంకటప్ప, సత్యనారాయణ పాల్గొన్నారు.



కార్పొరేటర్ పవన్‌కుమార్, ఈఈ శ్రీనివాస్‌కు ఇబ్బందులు వివరిస్తున్న కాలనీవాసులు

బాక్స్ డ్రెయిన్ పనులను పునరుద్ధరిస్తాం!

● కార్పొరేటర్ పవన్‌కుమార్, ఈఈ శ్రీనివాస్

కొత్తపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): గాయత్రీపురం, ఎస్ఆర్ఎల్ కాలనీ దారిలో ఆగిపోయిన బాక్స్ డ్రెయిన్ పనులను పునరుద్ధరిస్తామని కార్పొరేటర్ పవన్‌కుమార్, జీహెచ్ఎంసీ ఈఈ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించిన 'ఆగిన బాక్స్‌డ్రెయిన్ పనులు' కథనానికి కార్పొరేటర్, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించారు. పనులు ఆగిపోయిన ప్రాంతాలను పరిశీలించి కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. బాక్స్ డ్రెయిన్ పనులు త్వరగా పునరుద్ధరించాలని సూచించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో మట్టి కుప్పలు, వ్యర్థాలను తొలగిస్తామని ఈఈ శ్రీనివాస్ తెలిపారు. వారి వెంట ఏఈ మాత్యనాయక్, గాయత్రీపురం, నాగేశ్వర్ కాలనీ, రత్నానగర్ కాలనీల ప్రతినిధులు ఉన్నారు.

బకాయిలు చెల్లించనందుకు పండ్ల మార్కెట్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేత

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్న కారణంతో బాటసింగారంలోని పండ్ల మార్కెట్‌కు అధికారులు సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అధికారుల తీరుతో రెండు రోజులుగా రైతులు, కమీషన్ ఏజెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు నెలలకు చెందిన మార్కెట్ విద్యుత్ బిల్లు సుమారు రూ. 3 లక్షల వరకు బకాయి ఉన్నట్లు తెలిసింది. దీంతో అబ్దుల్లాపూర్‌మెట్ సబ్‌స్టేషన్ విద్యుత్ ఏఈ ఆదేశాలతో సిబ్బంది సోమవారం నుంచి మార్కెట్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. విద్యుత్ లేకపోవడంతో మార్కెట్ అంధకారంగా మారిందని రైతులు, కమీషన్ ఏజెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. జనరేటర్లు ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు నడిపిస్తున్నామని తెలిపారు. తమ ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని సరఫరా పునరుద్ధరించాలని పలుమార్లు ఏఈకి విన్నవించినా కనికరించలేదని, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మార్కెట్‌కు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరారు.

'కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి'

ఎల్బీనగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): కుష్ఠువ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారి (లెప్రసీ, ఎయిడ్స్) డాక్టర్ అరుణ పిలుపునిచ్చారు. కుష్ఠు నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డీఎంహెచ్ఓ, రిటైర్డ్ పారామెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సద్గుణాచారి, అసోసియేషన్ ప్రతినిధులు సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి కుష్ఠువ్యాధి గ్రస్తులకు దుప్పట్లను పంపిణీ చేశారు. డాక్టర్ అరుణ ఆశా వర్కర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. డీటీటీ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అనితా రాణి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గీత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చన, పారా మెడికల్ అధికారులు సులోచన, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సుధాకర్, ఆజాద్ చంద్రశేఖర్, డిప్యూటీ పీఎంఓలు విద్యాసాగర్, సత్యనారాయణ పురుషోత్తంరావు, సుధాకర్‌రెడ్డి, సీహెచ్ఓ రఘు పాల్గొన్నారు.



ప్రశాంత్‌నగర్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): కాలనీల్లో సమస్యల పరిష్కారానికి మార్నింగ్ వాక్ చేస్తున్నట్టు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తానని, యూజీడీ, రోడ్లు, మ్యాన్‌హోల్స్ మరమ్మతులు, మహిళా భవన్ నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాలాజీ నాథ్, కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, లగ్గోని శ్రీధర్ గౌడ్, వేములయ్య గౌడ్, ఖైసర్, పీ.వీ.ఎన్ రావు పాల్గొన్నారు.

యువత అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

సైదాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): యువత అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మంగళవారం ఎంఐఎం ఆధ్వర్యంలో అక్బర్ బాగ్ ఆఫీసర్స్ మెస్‌లో ఓవర్సీస్ జాబ్‌ఫెయిర్ నిర్వహించారు. మేళాలో ఎంపికైన యువతకు ఐటీసీ కంపెనీ 60 రోజుల శిక్షణ ఇవ్వనుంది. కార్యక్రమంలో అక్బర్‌బాగ్, ఆజంపురా కార్పొరేటర్లు మినాజుద్దీన్, షేక్ మోహినోద్దునీ అబ్రార్ పాల్గొన్నారు.



ఇండోర్ గేమ్స్‌ను ప్రారంభిస్తున్న క్రికెటర్, పద్మశ్రీ మిథాలీ రాజ్

క్రీడలతో ఆరోగ్యం : పద్మశ్రీ మిథాలీ రాజ్

మన్సూరాబాద్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యంతో పాటు ఉల్లాసంగా ఉండేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని భారత మహిళా మాజీ క్రికెటర్, పద్మశ్రీ మిథాలీ రాజ్ పేర్కొన్నారు. 37వ 'ఆల్ ఇండియా జీఎస్ఐ ఇండోర్ గేమ్స్-2024' నాగోల్‌లోని వీ-స్పోర్ట్స్ అకాడమీలో మంగళవారం ప్రారంభమయ్యాయి. జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) సీహెచ్.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మిథాలీరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధత అలవడతాయన్నారు. ఇండోర్ గేమ్స్‌లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ జీఎస్ఐ కార్యాలయాల్లో పనిచేసే 150 మందికి పైగా ఉద్యోగులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. క్యారమ్స్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, బ్రిడ్జ్ అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా భారత రైఫిల్ షూటర్ సురభి భరద్వాజ్‌ను సత్కరించారు. బుధవారంతో పోటీలు ముగుస్తాయన్నారు. కార్యక్రమంలో అధికారులు ఎల్.పి.సింగ్, ఎస్.ఎన్.మహాపాత్రో, అన్షుమాన్ ఆచార్య, కె.వి.మారుతీ, ఎం.ఎన్.ప్రవీణ్, సంజయ్ చౌదరి, శ్రీనివాసులు, భూటియ దొర పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హయత్‌నగర్ : తుర్కయాంజాల్ సబ్ స్టేషన్‌లో మెయింటనెన్స్ పనులు చేపట్టనున్న దృష్ట్యా బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు రాగన్నగూడ, తుర్కయాంజాల్, మన్నెగూడ, బ్రాహ్మణపల్లి రోడ్డు, శోభానగర్, గణేశ్‌నగర్, కమ్మగూడ, శ్రీరామ్‌నగర్, సూరజ్‌నగర్, సిరి టౌన్‌షిప్, లక్ష్మీ మెగా టౌన్‌షిప్, ఎం.ఎం.కుంట, పాటిగూడ, జనప్రియ, ఏవీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజాపూర్ పాత గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆయన చెప్పారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు చేరువ



ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు

దిల్‌సుఖ్‌నగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగుతూ మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. చైతన్యపురి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ దొంగతనాలను నివారించడంతో పాటు, శాంతిభద్రతలను పరిరక్షించడమే ధ్యేయమన్నారు. స్టేషన్ పరిధిలోని అన్ని కాలనీల్లో విజిబుల్ పోలీసింగ్‌ను పెంచనున్నట్లు వివరించారు. కాలనీల్లో గస్తీ ముమ్మరం చేయడంతో పాటు, నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల సూచన మేరకు పోలీసు సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు.

బడంగ్‌పేట్‌లో త్యాగరాజ ఆరాధనోత్సవం

సరూర్‌నగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ శ్రీవైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బడంగ్‌పేట్‌లో నాదబ్రహ్మ సద్గురు శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం ప్రతినిధులు బడంగ్‌పేట్ పుర వీధుల్లో త్యాగరాజస్వామిని కీర్తిస్తూ నగర సంకీర్తన నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు చక్రవర్తు జగన్‌మోహనాచార్యులు, కార్యదర్శి గోమఠం తిరుమలాచార్యులు, ఉపాధ్యక్షుడు శేషం జగన్నాథాచార్యులు, కోశాధికారి రామ్మోహనాచార్యులు, సాంస్కృతిక కార్యదర్శి శ్రీరంగాచార్యులు, కందాల నర్సింహాచార్యులు, దీపాలక్ష్మి పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్సులో సత్తా చాటిన డీపీఎస్ విద్యార్థులు

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): వరల్డ్ నకయామా షాటోకాన్ కరాటే సంస్థ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సెకండ్ ఇంటర్నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్ షిప్ 2023-24 పోటీల్లో జాఫర్‌గూడలోని డీపీఎస్ విద్యార్థులు సత్తా చాటారు. కటాస్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో పది మంది విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించినట్లు స్కూల్ ప్రో చాన్స్‌లర్ డాక్టర్. ముత్తంశెట్టి విజయనిర్మల తెలిపారు. ముగ్గురు విద్యార్థులు గోల్డ్ మెడల్, ఆరుగురు సిల్వర్, ఒక విద్యార్థి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. విద్యార్థులను ప్రో చాన్స్‌లర్, సెక్రటరీ కృష్ణారావు, సీఈవో అఖిల, ప్రిన్సిపాల్ అభినందించారు.

కరాటే పోటీల్లో ఎస్ఆర్ డీజీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

చాదర్‌ఘాట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 28న నిర్వహించిన ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో దిల్‌సుఖ్‌నగర్ ఎస్ఆర్ డీజీ స్కూల్ విద్యార్థులు 10 బంగారు, 10 వెండి, 10 కాంస్య పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగచంద్రిక తెలిపారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను మంగళవారం అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులు మరింతగా రాణించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన వీధి వ్యాపారులు

వనస్థలిపురం, జనవరి 30 (ఆంధ్ర జ్యోతి): వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బీ.రవికుమార్‌ను తెలంగాణ ఉద్యమకారుడు మిట్టకంటి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వనస్థలిపురం రైతు బజార్ వ్యాపారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకారం అందజేస్తామన్నారు. ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన వారిలో శ్రీనివాస్, భారతమ్మ, రాజు ఉన్నారు.

ఓట్ల దరఖాస్తులపై బీఎల్‌ఓలు విచారణ చేయాలి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): ఫారం-6, 7, 8 దరఖాస్తులపై బీఎల్‌ఓలు పూర్తి విచారణ చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి సూచించారు. అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బీఎల్‌ఓ, సూపర్‌వైజర్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ఇటీవల నిర్వహించిన ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరంలో వచ్చిన దరఖాస్తులను బీఎల్‌ఓలు సమగ్రంగా విచారణ చేయాలన్నారు. డబుల్ ఓటర్లు, డెత్ ఓట్లను గుర్తించి ఎలా తొలగించాలో సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌దత్తు, నాయబ్, తహసీల్దార్ రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

రహదారి పనులు ప్రారంభం

చంపాపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) : హస్తినాపురం డివిజన్‌లోని సాగర్ ఎన్‌క్లేవ్ కాలనీలో రూ.55 లక్షలతో చేపట్టనున్న సీసీ రహదారి నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ సుజాతనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రహదారి పనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులను కోరారు. జీహెచ్ఎంసీ నుంచి అధిక నిధులు మంజూరు చేయించి అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, స్వామిరెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, బస్వారెడ్డి, రామకృష్ణారెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, డేరంగుల కృష్ణ, రాంచంద్రనాయక్, మమత మల్లేష్‌గౌడ్, జానకిరాంనాయక్ పాల్గొన్నారు.

ఆలయంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజలు

చంపాపేట, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో మంగళవారం రాష్ట్ర గొర్రెలు, మేకల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆయనను సన్మానించి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు నారగోని శ్రీనివాస్‌యాదవ్, మధుసాగర్, మాజీ డైరెక్టర్ చేగోని మల్లేష్‌గౌడ్, నాయకులు నాగేష్‌యాదవ్ పాల్గొన్నారు.



భవనం పనుల గురించి తెలుసుకుంటున్న మేయర్ పారిజాతారెడ్డి

పాఠశాల భవనం పనులు పూర్తిచేయాలి

మేయర్ పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్, దావూద్‌ఖాన్‌గూడలో జడ్పీహెచ్ఎస్ కోసం నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలో భవనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆమె పేర్కొన్నారు. మెగా కంపెనీ సౌజన్యంతో నిర్మిస్తున్న పాఠశాల భవనం పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఆమె వెంట కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్లగూడెం సంతోషీశ్రీనివాస్‌రెడ్డి, మెగా కంపెనీ ప్రతినిధులు నూకరాజు, ఈశ్వర్‌రావు ఉన్నారు.

శ్రీపురంకాలనీ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఎన్నిక

వనస్థలిపురం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీపురంకాలనీ డెవలప్‌మెంట్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరుసగా మూడోసారి కాలనీ అధ్యక్షుడిగా రేటినేని ముత్యంరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధానకార్యదర్శిగా నల్లమాద నారాయణ రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా గడ్డం పద్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏ.సీ.రాంరెడ్డి, డి.దామోదర్ రావు, కోశాధికారిగా వై.పాండురంగం, సంయుక్త కార్యదర్శులుగా కె.అరవింద్ రెడ్డి, వై.వెంకటేశ్వర్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎన్.సూర్యవర్ధన్ రెడ్డి, నీలం బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా వి.యాదయ్య యాదవ్, టి.రమేష్, జీ.శ్రీనివాస్ రెడ్డి, పి.వెంకటేశ్వరరావు, పి.నాగరాజు ఎన్నికయ్యారు.